ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.04.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజుతో ముగుస్తాయి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు 2026ను ఈరోజు రాజ్యసభలో ప్రవేశపెడతారు.

2. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 19 రాష్ట్రాల్లో 9.25 కోట్ల రైతు గుర్తింపు కార్డులు జారీ చేశామని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

3. దేశ వ్యాప్తంగా ఈరోజు హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత ఉత్సాహంతో, భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి.

4. లక్నోలో నిన్న రాత్రి జరిగిన ఐపీఎల్ ఐదవ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

**PARLIAMENT TODAY**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజుతో ముగుస్తాయి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు 2026ను ఈరోజు రాజ్యసభలో ప్రవేశపెడతారు. ఈ ఏడాది బడ్జెట్ సమావేశాల మొదటి దశ జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకు కొనసాగింది. బడ్జెట్ సమావేశాల రెండవ దశ గత నెల 8వ తేదీన ప్రారంభమైంది. మొదటి దశలో, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తెలిపే తీర్మానం ఇంకా 2026-27 కేంద్ర బడ్జెట్‌పై చర్చ జరిగింది. రెండవ దశలో, పార్లమెంట్ ఫైనాన్స్ బిల్లు 2026, అప్రాప్రియేషన్ (నం. 2) బిల్లు 2026కు ఆమోదం లభించింది.

అంతేకాకుండా, ఈ సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణల వల్ల తలెత్తిన పరిస్థితిపై ప్రభుత్వ వైఖరిని తెలియజేశారు.

NSD

## SHIVRAJ AGRI-MINISTERS MEET

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 19 రాష్ట్రాల్లో 9.25 కోట్ల రైతు గుర్తింపు కార్డులు జారీ చేశామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఎరువుల నిల్వ, నల్లబజారు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను ఆదేశించారు. రైతులకు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించాలని, వారి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, సేకరణ నేరుగా రైతుల నుండే జరగాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన పంటల సేకరణకు సంబంధించి రాష్ట్రాలకు అనుమతులు మంజూరు చేస్తూ, సేకరణ ప్రక్రియ కచ్చితంగా నాణ్యతా ప్రమాణాల మేరకే ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రాంతీయ వ్యవసాయ సదస్సుల నిర్వహణ గురించి మాట్లాడుతూ... దేశాన్ని ఐదు వ్యవసాయ-శీతోష్ణస్థితి మండలాలుగా విభజించి, ప్రతి మండలంపై సమగ్ర చర్చలు జరుపుతామని మంత్రి పేర్కొన్నారు. దీని ప్రకారం, పశ్చిమ మండలానికి సంబంధించి మొదటి సదస్సు ఈ నెల 7వ తేదీన జైపూర్‌లో నిర్వహిస్తారు.

NSD

## PM - CCS MEETING

పశ్చిమసియాలొ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో నిన్న ప్రత్యేక క్యాబినెట్ కమిటీ ఆన్ సెకూరిటీస్ న్యూఢిల్లీలో సమావేశమైంది. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు తీసుకున్న చర్యలను సమీక్షించారు. అలాగే చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ అంశంపై జరిగిన రెండవ ప్రత్యేక సీసీఎస్ సమావేశం ఇది. ఈ సమావేశంలో,

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సామాన్యుడికి నిత్యవసర వస్తువుల లభ్యతను సమీక్షించారు. దేశంలో ఎరువుల లభ్యత, ఖరీఫ్, రబీ సీజన్లలో వాటి లభ్యతను నిర్ధారించడానికి తీసుకుంటున్న చర్యల గురించి కూడా చర్చించారు. కొనసాగుతున్న ప్రపంచ సంక్షోభం ప్రభావం నుండి పౌరులను కాపాడటానికి అన్ని ప్రయత్నాలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోది ఆదేశించారు. తప్పుడు సమాచారం, వదంతుల వ్యాప్తిని నివారించడానికి ప్రజలకు సరైన సమాచారం అందించాలని అన్నారు. కొనసాగుతున్న ప్రపంచ సంక్షోభం వల్ల ప్రభావితమైన పౌరులు, వివిధ రంగాల సమస్యలను నివారించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలన్నింటినీ ప్రధానమంత్రి ఆదేశించారు. సమావేశంలో, కొత్తగా ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించడానికి వ్యవసాయం, ఎరువుల రవాణా, విమానయానం, లాజిస్టిక్స్, ఎంఎస్ఎంఈ రంగాలలో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అంతేకాకుండా, నిత్యావసరాల సరఫరా ఎల్పీజీ, ఎల్ ఎన్ జీ సరఫరాలపై సమీక్షించారు. NSD

**INTERS MINISTERIAL BRIEFING:**

పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ, ఖరీఫ్ సీజన్ గాను దేశ వ్యాప్తంగా ఎరువులు, పంట విత్తనాలు, వ్యవసాయ రసాయనాల నిల్వలు తగినంత అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. నిన్న న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ సమావేశంలో వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ మణిందర్ కౌర్ ద్వివేది మట్లాడుతూ... దేశ వ్యాప్తంగా 185 లక్షల క్వింటాళ్లకు పైగా ఖరీఫ్ పంట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభ నిల్వగా 46 శాతం ఎరువులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని కూడా చెప్పారు. దేశంలో వ్యవసాయ రసాయనాలు కూడా తగినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**BYTE … MANINDER KAUR DWIVEDI**

దేశీయ విమానయాన కార్యకలాపాల కోసం విమాన ఇంధన (ATF) ధరల పెరుగుదలను నియంత్రించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విమానయాన పరిశ్రమ స్వాగతించిందని

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అసంబా చుబా ఆవో తెలిపారు.

**ASANGBA-CHUBA**

NSD

**HANUMAN JAYANTI**

దేశవ్యాప్తంగా ఈరోజు హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. హనుమంతుని జన్మదినాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో తెల్లవారుజాము నుంచే భక్తులు హనుమాన్ ఆలయాలకు వెళ్లి ప్రార్థనలు చేస్తున్నారు. న్యూఢిల్లీ కన్నాట్ లోని 'ప్రాచీన హనుమాన్ ఆలయం' వద్ద భక్తుల రద్దీ ఉంది. ఈ పర్వదినం సందర్భంగా ఆలయాల్లో హనుమాన్ చాలీసా, సుందరకాండ, అఖండ రామాయణ పారాయణాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హనుమాన్ ఆలయాల వద్ద భక్తులు భారీ సంఖ్యలో బారులు దిరారు. అయోధ్యలోని ప్రసిద్ధ హనుమాన్ గర్హి ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో భక్తుల కోసం భండారా భోజ్, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దేశ మంతటా మారుతి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

NSD

## AMIT SHAH ASSAM VISIT

కేంద్ర హోం మంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్ షా, రెండు రోజుల పర్యటన కోసం ఈరోజు అస్సాం కు బయలుదేరి వెళతారు. అస్సాం శాసనసభ ఎన్నికల సందర్భంగా  బీజేపీ, ఎన్డీఏ అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తారు. ఏజీపీ అభ్యర్థి కేసబ్ మహంతకు మద్దతుగా, నాగావ్ జిల్లాలోని కలియాబోర్ నియోజకవర్గంలోని మిస్సా హైస్కూల్ మైదానంలో మధ్యాహ్నం 3 గంటల కు జరిగే ర్యాలీని ఉద్దేశించి అమిత్ షా ప్రసంగిస్తారు. అనంతరం, కేంద్ర హోం మంత్రి గౌహతికి వెళ్తారు. రేపు ఉదయం 11 గంటలకు, ధుబ్రి జిల్లాలోని రతియాదహాలో గల మేళా మైదాన్ లో, గోలోక్‌గంజ్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థికి మద్దతుగా అమిత్ షా బహిరంగ

సభలో ప్రసంగిస్తారు. తరువాత, మధ్యాహ్నం 1 గంటకు గోల్పారా జిల్లాలోని దుధ్నోయ్ నియోజకవర్గ అభ్యర్థికి మద్దతుగా ఒక ప్రచార సభలో ప్రసంగిస్తారు. పలాష్‌బారి నియోజకవర్గ అభ్యర్థికి మద్దతుగా చాయ్‌గావ్ ఉన్నత సెకండరీ పాఠశాల మైదానంలో జరిగే మరో ప్రచార సభలో కూడా ప్రసంగిస్తారు.

NSD

**NAIDU - AVIATION MEETING**

దేశంలో విమానాలు, విమాన విడిభాగాల తయారీ, నిర్వహణపై పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్ మోహన్ నాయుడు నిన్న న్యూఢిల్లీలో పౌర విమానయాన సలహా సంఘం సమావేశానికి అధ్యక్షత వహించారు. దేశీయ సామర్థ్యాలను బలోపేతం చేయడం ద్వారా, ప్రపంచ విమానయాన సరఫరా చైన్ లో మన దేశానికి స్థానం కల్పించడం ద్వారా ఆత్మనిర్భర్ విమానయాన వ్యవస్థను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని రామ్ మోహన్ నాయుడు సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. ఈ సమావేశంలో, దార్శనికతను ముందుకు తీసుకెళ్లడానికి, పటిష్టమైన వ్యవస్థను రూపొందించడానికి కమిటీ సభ్యులు సూచనలు చేశారు.

NSD

**RUSSIA DEPUTY PM VISIT**

రష్యా ఉప ప్రధానమంత్రి డెనిస్ మంతురోవ్ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు భారత్‌కు చేరుకోనున్నారు. తన పర్యటనలో భాగంగా ఆయన న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో సమావేశం అవుతారు. ఈ సమావేశాల్లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక సహకారంపై చర్చలు జరుపుతారు. అంతేకాకుండా, రష్యా ఉప ప్రధానమంత్రి - జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్‌తో ఢిల్లీలోని 'సేవా తీర్థ 3'లో సమావేశమవుతారు. ఈ పర్యటన భారత్, రష్యా మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో కీలక భూమిక పోషిస్తుంది.

NSD

**IPL**

లక్నోలోని అటల్ బిహారీ వాజపేయి ఏకానా స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన ఐపీఎల్ ఐదవ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 141 పరుగులు చేసి ఆలౌట్ అయింది. లక్నో జట్టులో అబ్దుల్ సమద్ 36 పరుగులు చేయగా, ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు ఎన్గిడి, టి. నటరాజన్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం 142 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 17.1 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. 70 పరుగులతో నాటౌట్ గా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన సమీర్ రిజ్వీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

NSD

**SHUKLA::SUMIT MP-I 02.04.2026**

**PARLIAMENT TODAY**

The Budget session of Parliament will conclude today. Rajya Sabha is likely to take up The Andhra Pradesh Reorganisation (Amendment) Bill, 2026 for consideration and passing today. The first part of the Budget Session began on 28th January and continued till 13th of February, this year. The second phase of Budget session commenced on 8th of last month. During the first phase, discussion took place on the Motion of Thanks to the President's Address and the Union Budget for 2026-27. In the second phase, Parliament gave its nod to the Finance Bill 2026 and the Appropriation (No. 2) Bill 2026. Besides, Prime Minister Narendra Modi addressed both Houses of Parliament during the session, presenting the Government's position on the situation arising from the ongoing conflict in West Asia.

**Suparna/0404**

**SHUKLA NP-I 02.04.2026**

**SHIVRAJ AGRI-MINISTERS MEET**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan has said that 9.25 crore farmer IDs have been created so far across 19 states. The Union Minister held a review meeting with agriculture ministers of various states. During the meeting, the Minister directed the states to act strictly against hoarding and black marketing of fertilisers. He said that farmers should receive a fair price for their produce, their complaints should be redressed in time, and procurement should be done directly from farmers.

On the approvals granted to states for procurement of certain crops,

Mr. Chouhan directed that procurement should be limited strictly to FAQ (Fair Average Quality) produce. He added that farmers' registration should be done on Aadhaar-linked portals and biometric or face authentication should be made mandatory at procurement centres. While sharing information about the organisation of Regional Agriculture Conferences, the Minister said, the country will be divided into five agro-climatic zones and comprehensive discussions will be held for each zone. Accordingly, the first conference for the Western Zone will be held in Jaipur on 7th of this month.
**CB/BHANU/0454**

**SHUKLA MP-I 02.04.2026**
**PM - CCS MEETING**

Prime Minister Narendra Modi chaired a special meeting of the Cabinet Committee on Security (CCS) to review measures taken by various Ministries and Departments and also discussed further initiatives to be taken in the context of the ongoing West Asia conflict, at his residence in New Delhi yesterday.

This was the second special CCS meeting on the issue. During the meeting, the Prime Minister assessed the availability of critical needs for the common man. He also discussed the availability of fertilisers in the country and steps being taken to ensure its availability in the Kharif and Rabi seasons. The Prime Minister also directed that all efforts must be made to safeguard the citizens from the impact of the ongoing conflict. Mr Modi underlined the need for timely and smooth flow of authentic information to the public to prevent misinformation and rumour mongering. Mr Modi also directed all concerned departments to take all possible measures to ameliorate the problems of citizens and sectors affected by the ongoing global situation.

During the meeting, interventions across agriculture, fertilizers, shipping, aviation, logistics and MSMEs to mitigate emerging challenges were discussed. Further, a review of supply diversification for LPG and LNG, fuel duty reduction and power sector measures was also undertaken to ensure stability of essential supplies.

The Cabinet Secretary briefed about the action taken to ensure supply of petroleum products, particularly LNG and LPG, and sufficient power availability. He further briefed that LPG prices for domestic consumers have remained the same and Anti-diversion enforcement to curb hoarding and black marketing of LPG is being conducted regularly.

The government said, initiatives have also been taken to expand Piped

Natural Gas connections. It added that measures like exempting the gas-based power plants with a capacity of 7-8 GW from gas pooling mechanism and increasing of rake for positioning more coal at thermal power stations etc have also been taken to ensure availability of power during the peak summer months. Interventions proposed to be taken for emerging challenges in various other sectors such as agriculture, civil aviation, shipping and logistics were also discussed during the meeting.

The government also informed that control rooms have been set up for constant monitoring and interaction with States/UTs on prices and enforcement of Essential Commodities Act and the prices of agricultural products, vegetables and fruits are also being monitored. It said that efforts are being taken to globally diversify sources for energy, fertilizers and other supply chains, and international initiatives for securing safe passage of vessels through the strait of Hormuz and ongoing diplomatic efforts.

**CB/BHANU/PRIYA/0437**

The Government has asserted that sufficent stock of fertilizers, crop seeds and agrochemicals are available across the country for Kharif season, despite West Asia crisis. Additional Secretary of Department of Agriculture and Farmers Welfare, Dr Maninder Kaur Dwivedi stated this while addressing the Inter Ministerial Meeting in New Delhi yesterday on recent developments in West Asia. She informed that over 185 lakh quintals of Kharif crops seeds are available across the country.

**[S/B -MANINDER KAUR DWIVEDI - 31 SECS]**

Joint Secretary in the Ministry of Civil Aviation, Asangba Chuba Ao informed that the aviation industry has welcomed the Government's decision to moderate the Aviation Turbine Fuel (ATF) price increase for domestic operations.

**[S/B - ASANGBA CHUBA - 29 SECS]**

**SHUKLA::SUMIT MP-I 02.04.2026**

**AMIT SHAH ASSAM VISIT**

Union Home Minister and senior BJP leader Amit Shah will arrive in Assam this afternoon on a two-day visit to campaign for Bharatiya Janata Party (BJP) and other NDA candidates ahead of the Assembly elections. Mr. Shah is scheduled to address a public rally at around 3 PM at Missa High School field in the Kaliabor constituency of Nagaon district, in support of AGP candidate Kesab Mahanta. Following the Kaliabor programme, the Union

Home Minister will travel to Guwahati, where he will stay overnight at the State Guest House. Tomorrow, Mr. Shah will address a public meeting at 11 AM at Mela Maidan field in Ratiadaha, Dhubri district, in support of the BJP candidate from the Golokganj constituency. Later, he will proceed to Dudhnoi in Goalpara district to address a campaign rally at around 1 PM in support of the Dudhnoi constituency candidate. At around 3 PM, he will also address another campaign meeting at Chaygaon Higher Secondary School field in support of the Palashbari constituency candidate. After completing his engagements in Assam.

**CB/AMINUL/GUWAHATI/MAIL/0405**

**SHUKLA MP-I 02.04.2026**

**NAIDU - AVIATION MEETING**

Civil Aviation Minister K Ram Mohan Naidu chaired the Civil Aviation Consultative Committee meeting in New Delhi yesterday on manufacturing and maintenance of aircraft and aircraft components in the country. In a social media post, Mr Naidu said, the government's vision is to build an Atmanirbhar aviation ecosystem by strengthening domestic capabilities and positioning India in global aviation supply chain. During the meeting, the members of the committee made valuable suggestions to drive the vision forward and create a robust ecosystem.

**CB/SHIVANG/PRIYA/0441**

**SHUKLA MP-I 02.04.2026**

**HANUMAN JAYANTI**

Hanuman Jayanti is being celebrated today in different parts of the country with religious fervor. The day commemorates the birth of Lord Hanuman. In the national capital, devotees are thronging the Hanuman temples since early morning to offer prayers. Heavy rush of people is being seen at the 'Pracheen Hanuman Temple' at Connaught Place in New Delhi. 'Hanuman Chalisa', 'Sundar Kand 'and 'Akhand Ramayan' are being recited at the temples on the occasion. In Uttar Pradesh, devotees in large numbers have gathered at Hanuman Temples across the state. A long que of people can also been seen at Ayodhya's Hanuman Garhi temple on the occasion. Bhandara Bhoj have also been organised at several places.

**NET/0548**

**SHUKLA MP-I 02.04.2026**

**RUSSIA DEPUTY PM VISIT**

First Deputy Prime Minister of Russia, Denis Manturov will be on a two-day visit to India, beginning today. During the visit, Mr Manturov is scheduled to meet External Affairs Minister Dr S Jaishankar and Union Finance Minister Nirmala Sitharaman in New Delhi. The Russian Deputy Prime Minister will also meet National Security Advisor Ajit Doval at Seva Teerth 3 in the national capital.

**CB/SAKLEN/0522**

**SHUKLA MP-II 02.04.2026**

**IPL**

In IPL cricket, Delhi Capitals defeated Lucknow Super Giants by six wickets in the fifth match of the tournament at the Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Stadium in Lucknow last night. Put in to bat first, Lucknow Super Giants were bowled out for 141, with Abdul Samad top-scoring with 36. Delhi Capitals pacers Lungi Ngidi and T. Natarajan picked up three wickets each. In reply, Delhi Capitals chased down the target in 17.1 overs for the loss of four wickets, riding on Sameer Rizvi's unbeaten 70. Rizvi was named Player of the Match for his match-winning innings.

Today, Kolkata Knight Riders will take on Sunrisers Hyderabad at Eden Gardens in Kolkata at 7:30 PM.

**BIMAL/NET/0430**